# Distributed Prizes for Essay writing & Elocution Competition winners on National Voter’s Day

తేది: 31.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వకృత్వ పోటీలు, వ్యాస రచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. శుక్రవారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గార్ల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వకృత్వ పోటీల్లో పూర్ణిమ (కన్నడ విభాగం), జె.పరశురాముడు (బి.ఎడ్), జి.ఎన్.నిరంజన్ (ఎమ్ఎస్డబ్ల్యూ)లు, వ్యాసరచన పోటీల్లో వి.చిరంజీవి (బయోటెక్నాలజీ), సి.జానకి (టిపిటి), ఎ.జయరామ్ (ఆంగ్ల శాఖ)లు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు మాట్లాడుతూ... విద్యార్థులందరూ అన్ని రంగాల్లో రాణించి వర్శిటీకి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకుని రావాలని కోరారు. చదువుతో పాటు విద్యాత్మక పోటీలు, క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులందరూ కష్టపడి చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ఎస్.చిన్నరెడ్డయ్య, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.కేశవమూర్తి, డా.శ్రీప్రియ, డా.మెర్సీజ్యోతి తదితరులు పాల్గొన్నారు.







